ప్రకాశం జిల్లా తేది:28.02.2024

✳పోక్సో కేసులో నిందితుడుకి 10 సం" జైలు శిక్ష మరియు 4000/- జరిమానా విధించిన గౌరవ ఒంగోలు POCSO కోర్ట్ వారు

✳పోక్సో కేసులో నిందితుడుకి కఠిన శిక్ష పడటంలో క్రియాశీలక విధులు నిర్వర్తించిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పరమేశ్వర రెడ్డి ఐపియస్ గారు

✳ప్రత్యేక గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా చిన్నారులు, మహిళలపై అత్యాచారాలకు పాల్పడే వారిని తప్పక శిక్షించేలా కృషి చేస్తున్న జిల్లా ఎస్పీ గారు

కొత్తపట్నం మండలంకు చెందిన మైనర్ బాలిక (17సం.) పాలిటెక్నిక్ కోర్సు చదువుతున్న సమయంలో అదే మండలానికి చెందిన S.ప్రదీప్‌కుమార్ (22 సం) అనే అతను వెంటపడుతూ తేది: 20.08.17న మధ్యాహ్నం సమయంలో బిందెతో నీరు తీసుకురావడానికి అతని ఇంటి వైపు నుండి వెళ్తుండగా అతను ఆమెను తన ఇంట్లోకి లాగి ఆమెను లొంగదీసుకుని అత్యాచారానికి పాల్పడి, ఛాయాచిత్రాలు, వాయిస్‌లను రికార్డ్ చేసి ఈ విషయం ఎవరికైనా చెప్తే ఫేస్ బుక్స్‌లో ఫోటోలు సర్క్యులేట్ చేస్తానని బెదిరించడమే కాకుండా ఆమె క్యారెక్టర్ గురించి చెడుగా చెబుతూ నిశ్చితార్థం క్యాన్సిల్ అయ్యేటట్లు చేసిన ఘటనపై కొత్తపట్నం పోలీస్ స్టేషన్లో తేది 14.09.2018 న పోక్సో కేసును నమోదు చేయగా అప్పటి ఒంగోలు టు టౌన్ సర్కిల్ సిఐ సమగ్ర దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్టు చేసి, కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేసినారు.

అనంతరం సమయానుసారం సాక్షులను కోర్ట్ నందు హాజరు పరుచగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యనమల వెంకటేశ్వర్లు ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. ఈ కేసులో ఎస్పీ గారి మార్గదర్శకత్వంలో గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్షాధారాలతో నిందితుడుపై నేరనిరూపణ అయినందున గౌరవ ఒంగోలు పోక్సో కోర్ట్ జడ్జి శ్రీ యం.ఏ. సోమశేఖర్ గారు తేది:28.02.2024 న నిందితునికి 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.4000 జరిమానా విధించారు.

సదరు కేసులో తగిన ప్రాథమిక, భౌతిక, సాంకేతిక సాక్షాదారాలను సేకరించి కోర్టులో సమర్పించి నేర నిరూపణ చేసి ముద్దాయికి శిక్ష పడటంలో కృషిచేసిన అప్పటి ఒంగోలు టు టౌన్ సర్కిల్ సిఐ యన్. సురేష్ కుమార్ రెడ్డి, ప్రస్తుతం టు టౌన్ సీఐ జగదీష్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్ట్ లైజన్ ఏఎస్సై ఈ.వి. స్వామి, కానిస్టేబుల్స్ యం.యల్లమంద, జి.అంకిరెడ్డి లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ మహిళలు, మైనర్లపై అఘాయిత్యాలు, లైంగిక దాడులకు పాల్పడిన వారికి కఠినమైన శిక్షలు పడేలా పోలీసుశాఖ కృషి చేస్తుందని, మైనర్లపై లైంగిక దాడులకు పాల్పడే వారికి ఈ తీర్పు గుణపాఠమని, అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో చట్టం నుండి తప్పించుకునే వీలులేకుండా గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థను పటిష్టపరిచి కోర్ట్ లో సమర్థవంతమైన ట్రయిల్ మానిటరింగ్ ద్వారా నిందితులకు శిక్షలు పడేలా చేస్తామని తెలిపారు.


AP
POLICE
P. PARAMESWAR REDDY